క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ వెంటే యాదవులు



ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

ప్రొద్దుటూరు కల్చరల్ : బ్రహ్మంగారిమఠం మండలం రేకులకుంట్లలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ యాదవుల ఆత్మీయ మహాసభను విజయవంతం చేసినందుకు ఎమ్మెల్సీ రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవులంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారన్నారు. వేలాది మంది మైదుకూరు నియోజకవర్గ యాదవులు ఈ ఆత్మీయ మహాసభలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. బీసీల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం చేకూర్చాలన్నారు. యాదవ ఆత్మీయ మహాసభలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

వైద్య శిబిరాల తనిఖీ



ఆరోగ్యశ్రీ కారులుపంపిణీ చేస్తున్న హేమలత

దువ్వూరు : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుగణశ్రీ సూచించారు. మండలంలోని ఇడమడకలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలందించాలన్నారు. అనంతరం 390 మంది రోగులకు డాక్టర్లు హేమలత, శ్రీలలిత, నాగయ్య, చంద్రమౌళి షుగర్, బీపీ, కంటి, థైరాయిడ్ పరీక్షలు చసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు రాజగోపాల్, విజయకుమారి, సువర్ణ, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గజమాలతో సత్కారం



భారీ గజమాలతో ఎమ్మెల్యే రాచమల్లు, పోరెడ్డి నరసింహారెడ్డిని సత్కరిస్తున్న అభిమానులు

ప్రొద్దుటూరు క్రైం : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి జన్మదిన వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బొల్లవరంలో వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో పోరెడ్డి కట్ చేశారు. ఎత్తపు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పోరెడ్డి నరసింహారెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు పాల్గొన్నారు. వార్డులలో స్థానికులు ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌లను పోరెడ్డి నరసింహారెడ్డి కట్ చేశారు. అభిమానులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి సందీప్, పోరెడ్డి ప్రదీప్, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వల్లూరు నాగేంద్రారెడ్డి

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరులో జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ వల్లూరు నాగేంద్రారెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం శుక్రవారం 250 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా సేవా, సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి, సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి, సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద బలిజ సంఘం నాయకులు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ దేవరాయ జయంతి నిర్వహించారు. స్థానిక శివాలయం రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మటమయ్య, మంచి రాజ, చంద్రమౌళి, మూర్తి, నరసింహులు, జయశంకర్, ముక్కంటి వెంకటరమణ, కోనేటి కన్నా, యజ్ఞ, విశ్వనాథ్, రాయిని సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : ఇంటింటికీ అందించిన సంక్షేమ పథకాలు, మీ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఒకటో వార్డులోని బొల్లవరం, బుడ్డాయపల్లెలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి శుక్రవారం పర్యటించారు. వార్డులో చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థిగా వైఎస్.అవినాష్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి పోటీ చేస్తున్నామని, తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. వార్డు ప్రజలు, అభిమానులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి పూలదండలు వేస్తూ అడుగడుగునా స్వాగతం పలికారు. వృద్ధులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఎంపీపీ శేఖర్‌యాదవ్, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, పందిటి సరోజమ్మ, గోనా ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోనా సరస్వతి, సారీ సుభాష్‌రెడ్డి, వరికూటి ఓబుళరెడ్డి, కామిశెట్టి సుబ్రహ్మణ్యం, కల్లూరు నాగేంద్రారెడ్డి, కాకర్లనాగశేషారెడ్డి, లక్కిరెడ్డిపవన్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

రూ.31.86 కోట్ల లబ్ధి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రొద్దుటూరులోని ఒకటో వార్డులో వివిధ సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.31.86 కోట్ల లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బొల్లవరం, బుడ్డాయపల్లె ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారన్నారు. 2014, 2019 ఎన్నికల్లో బొల్లవరం, బుడ్డాయపల్లె ప్రజలు తమకు అండగా నిలిచారన్నారు. ప్రొద్దుటూరు పురపాలక సంఘం నుంచి రూ.3 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు.

పేదల అభ్యున్నతికి కృషి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఖాజీపేట మండలం చెమ్ముళ్లపల్లెలో రూ.15 లక్షలతో కాల్వపై వంతెన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం బీసీ కాలనీలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తమ మేనిఫెస్టోనే ఆన్‌లైన్ నుంచి తొలగించిన వ్యక్తి చంద్రబాబు అని, ఆయన ఎన్ని అసత్య వాగ్దానాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చెమ్ముళ్లపల్లె బీసీ కాలనీలో నీటి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి నాగిరెడ్డి, గంగాధర్‌రెడ్డి, అబుబకర్ సిద్ధిక్, రాఘవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బుజ్జి, చంద్రశేఖర్, గురిరెడ్డి, బీచురామసుబ్బారెడ్డి, దస్తగిరి, నాయకులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యం



మాట్లాడుతున్న జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు ఎ.డి.దేవదత్తం

బద్వేలు అర్బన్ : విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే తమ లక్ష్యమని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్, ఎ.డి.దేవదత్తం, జిల్లా గౌరవ సలహాదారులు చింతంరెడ్డిరామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జేవీవీ ఏర్పాటు చేసిన సైన్స్ కళాజాత శుక్రవారం బద్వేలుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే మూఢ విశ్వాసాలపై అపోహలను తొలగించాలన్నారు. అనంతరం కళాకారుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జి.వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ గోపాలక్రిష్ణయ్య, డాక్టర్ హరికిరణ్, శ్రీరాములు, బాలబయన్న, త్రిమూర్తులు, వెంకటేశ్వర్లు, విజయకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు



ప్రభుత్వ డాక్టర్‌తో మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి రోగుల సంఖ్య పెరిగిందని, అన్ని విభాగాల్లో వైద్యులు ఉన్నారని తెలిపారు. ఫిజియోథెరపీ, ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, మహిళా డాక్టర్లు ఉండటంతో పేదలకు ఉచిత వైద్యం అందుతోందన్నారు. రూ.25 కోట్లతో నూతన భవనాలు నిర్మించడం ప్రజలకు వరమన్నారు. అనంతరం ఆయన ఆసుపత్రిలో అన్ని విభాగాలు పరిశీలించారు.

నేటి నుంచి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

రాజుపాళెం : మండలంలోని పర్లపాడులో శనివారం నుంచి మూడు రోజుల పాటు పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం గణపతి పూజ, కలశస్థాపన, యంత్ర అభిషేకం, సాయంత్రం గ్రామోత్సవం, 18న నవగ్రహ, రుద్ర, చండీ హోమాలు, సాయంత్రం లలితాదేవి సహస్ర నామ పారాయణం, 19న సోమవారం యంత్రస్థాపనం, ప్రాణప్రతిష్ట, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతు ఉద్యమంపై ఆంక్షలు దారుణం



ప్రొద్దుటూరు హెడ్ పోస్టాఫీసు వద్ద ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రొద్దుటూరు : ఢిల్లీలో జరిగే రైతు ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం దారుణమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. స్థానిక హెడ్ పోస్టాఫీసు వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు గడచినా రైతుల ఆదాయం రెట్టింపు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, హరి, యేసోబ్, గురుమూర్తి, ప్రమీల, సాల్మన్, రాఘవ, చంటి, గుర్రమ్మ, బాలసుబ్బయ్య, నరసింహారెడ్డి షరీఫ్, చంద్రశేఖర్, ప్రమీల, శ్రీను, హరిత, నాగేంద్ర, పెద్దన్న యాదవ్, ప్రేమ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే ఈ ప్రయత్నం

పురపాలక వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు క్రైం : ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేయడం మంచిది కాదని ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి హితవు పలికారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ ఛాంబర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రూ.40 కోట్ల విలువ చేసే చెన్నకేశవస్వామి ఆలయ భూములను కబ్జా చేశామని ఫ్లెక్సీ వేసి ధర్నా చేసిన మాజీ ఎమ్మెల్యే వరద రూ.1000 కోట్ల భూములకు సంబంధించి ఎందుకు ఆందోళన చేయలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి హత్యలు చేసేవాడని విమర్శలు చేసిన వరద, కొన్ని రోజుల తర్వాత ఎన్నికల్లో మద్దతు పలకాలని తిరిగి రమణారెడ్డి వద్దకే వెళ్లారని ఆరోపించారు. మీ కులానికి సంబంధించి 50 ఓట్లు కూడా లేవని.. ప్రొద్దుటూరు రాజకీయాలతో మీకు ఏం పని అంటూ టీడీపీ నాయకుడు సీఎం రమేష్‌నాయుడుపై వరదరాజులరెడ్డి ఘాటుగా విమర్శలు చేశారన్నారు. ఆ ప్రాంత ప్రజలు, పిల్లలు స్కూలుకు, సాయిబాబా గుడికి వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుందనే ఉద్దేశంతో గ్రావెల్ రోడ్డు వేసినట్లు ఆయన తెలిపారు. వరదరాజులరెడ్డి కుటుంబం కొలిచే రాధాస్వామి వద్దకు ప్రమాణం చేస్తే ఈ విషయాన్ని ఇంతటితో ఆపుతామని, లేదంటే రోజు మాట్లాడుతామని అన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం



మద్యంసీసాలు, పట్టుబడిన వ్యక్తితో ఎస్‌ఐ

అట్లూరు : మండలంలోని వేములూరు వద్ద 45 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.సి.రాజు తెలిపారు. వేములూరుకు చెందిన సుబ్బనరసయ్య మద్యం తరలిస్తున్నాడని సమాచారం రావడంతో శుక్రవారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందన్నారు.

18న బీసీ ఆత్మగౌరవ సభ



మాట్లాడుతున్న బొర్రా రామాంజనేయులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఈ నెల 18న బీసీ ఆత్మ గౌరవ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప రాజ్యాధికారం కల్పించడం లేదన్నారు. బీసీలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జింకా మార్కండేయ, సంటెయ్య, శ్రీనివాసులు, ఆదినారాయణ, రామదాసు పాల్గొన్నారు.

కార్మికుల ఆందోళన



ప్రధాని మోదీ దిష్టిబొమ్మతో శవయాత్ర చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



మాట్లాడుతున్న వామపక్షాల అనుబంధ సంఘాల నాయకులు

పోరుమామిళ్ల : గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవప్రసాద్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దేశంలో 23 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సఫా, పీరయ్య, వెంకటేశ్వర్లు, రవీంద్ర, గురమ్మ, శ్రీనివాసులు, బీబి, లూర్దుమేరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ర్యాలీ

మైదుకూరు : కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ రైతులు, కార్మికులకు మోసపూరిత వాగ్దానాలు చేసిందని సీపీఐ, సీపీఎం అనుబంధ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. మైదుకూరులో గ్రామీణ బంద్ లో భాగంగా స్థానిక పోస్టాఫీసు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్షాల అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు ఖాతాలో వేస్తామని చెప్పిన నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ మోసం చేసిందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారన్నారు. కార్యక్రమంలో పోతిరెడ్డి భాస్కర్, శివకుమార్, శ్రీరాములు, షరీఫ్, బీవీ శ్రీనివాసులు, ధనలక్ష్మి, చెన్నమ్మ, రాహుల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రొద్దుటూరు క్రైం : భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకోవాలని ఆర్టీఓ మురళీధర్ తెలిపారు. ప్రొద్దుటూరు ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో డ్రైవర్లకు రహదారి భద్రతపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ రాత్రి సమయాల్లో ఎనిమిది గంటలు డ్రైవింగ్ చేసిన తర్వాత లారీ డ్రైవర్లు కొంత సేపు విశ్రాంతి తీసుకోవాలన్నారు. వేకువ జామున విశ్రాంతి తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు జరగవని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంవీఐ వేణు, ఏఓ కరిముల్లా, లారీ డ్రైవర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందజేత

చాపాడు : మండలంలోని అయ్యవారిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు రమేష్ బాబు తన తండ్రి జ్ఞాపకార్థం రూ.10వేల విలువ చేసే ఫెన్సింగ్ క్రీడా దుస్తులు, పరికరాలు శుక్రవారం పాఠశాలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించడంతో రాణించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ వేలం వాయిదా

ప్రొద్దుటూరు : స్థానిక తాత్కాలిక దినసరి కూరగాయల మార్కెట్, వాహనాల పార్కింగ్ రుసుం వసూలుకు 2024–25 ఏడాదికి శనివారం నిర్వహించనున్న బహిరంగ వేలాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు రాష్ట్ర హైకోర్టులో దావా వేయడంతో బహిరంగ వేలాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

కొట్టాలలో విగ్రహ ప్రతిష్ట



కొట్టాల గ్రామంలో హోమం చేస్తున్న వేద పండితులు

రాజుపాళెం : మండలంలోని కొట్టాలలో శుక్రవారం నుంచి పెద్దమ్మతల్లి, పోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమైనట్లు గ్రామస్తులు తెలిపారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు టెంకాయలు కొట్టి పూజలు చేశారు. ఆదివారం విగ్రహాల ప్రతిష్ట నిర్వహించనున్నారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్: నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని నాగార్జున మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డితోపాటు ప్రముఖ సైకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మన జిల్లాలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న విద్యాసంస్థల్లో నాగార్జున విద్యాసంస్థ ఒకటన్నారు. సైకాలజీ ప్రొఫెసర్ లలిత మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విజ్ఞానాన్ని సంపాదించాలంటే కృషి, పట్టుదల ఉండాలన్నారు. అనంతరం జాతీయస్థాయిలో వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందచేశారు. ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సమీర, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వాడకంతో ఆరోగ్యం

కడప అగ్రికల్చర్: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వాడకంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్ర కో ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య పేర్కొ న్నారు. ప్రకృతి వ్యవసాయంపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేవీకేలో ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల సేకరణలో పాటించవలసిన పద్ధతులు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి గుంటూరుకు చెందిన ఏపీ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణ అధికారి డాక్టర్ రవి తెలియచేశారు. అలాగే ఉద్యాన విభాగం శాస్త్రవేత్త మానస వివిధ ఉద్యానవన పంటలలో ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ గురించి వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ శిల్పకళ వివిధ కషాయాల, పురుగు, తెగులు, నివారణ గురించి తెలియచేశారు. అనంతరం మామిళ్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు బాలాజీ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సాగు చేసిన వివిధ ఆకుకూరలు, పండ్లతోటలను పరిశీలించారు. అలాగే వివిధ కషాయాల తయారీ పద్ధతుల గురించి తెలుసుకున్నారు.

'లిల్లీ' చిత్ర బృందానికి అభినందన

కడప కల్చరల్ : 2023 సంవత్సరానికిగాను ఉత్తమ బాలల చలనచిత్రంగా ఎంపికైన లిల్లీ చిత్ర బృందాన్ని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం శుక్రవారం అభినందించింది. సంఘం అధ్యక్షులు, వైవీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర అధికారభాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, ఇతర సభ్యులతో కలిసి కడప నగరంలోని వారి స్వగృహానికి వెళ్లి అభినందించారు. గత సంవత్సరం జులై 7న విడుదలైన లిల్లీ చిత్రాన్ని కడప నగరానికి చెందిన బాబురెడ్డి, జి.సతీష్‌కుమార్ నిర్మాతలుగా శివం దర్శకత్వంలో నిర్మించారు. బాబురెడ్డి కుమార్తె బేబి నేహా, సుబ్బారెడ్డి ప్రధాన పాత్రలుగా ఈ చిత్రం విడుదలైంది.

భక్తి శ్రద్ధలతో రథసప్తమి



శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి



వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన గరుడ వాహన సేవలో పాల్గొన్న భక్తులు



సూర్యప్రభ వాహనంలో చెన్నకేశవస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాత మార్కెట్‌లోని శ్రీమహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో రథ సప్తమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నకేశవస్వామి, మహాలక్ష్మీదేవి అమ్మవారికి ఉదయం విశేష అభిషేకం చేసి పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రథంపై కొలువుదీర్చగా.. భక్తులు దర్శించుకుని కాయకర్పూరాలను నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం గోవింద నామస్మరణ మధ్య రథోత్సవం ఘనంగా జరిగింది.

• ఖాదర్‌బాద్‌లోని సూర్యనారాయణస్వామి ఆలయంలో రథ సప్తమి సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాసులరెడ్డి, ఏడీఈ శిరీష, ఏఈ నరసింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : పట్టణంలోని పలు ఆలయాలలో శుక్రవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన వాహన సేవలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. లక్ష్మపాళెం ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామిని సూర్యప్రభ వాహనంపై కొలువుంచి గ్రామోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ బాదిరెడ్డివెంకటరామిరెడ్డి, ఈఓ శివయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి

కాశినాయన : నరసాపురం చెన్నకేశవస్వామి దేవాలయంలో రథసప్తమిని పురస్కరించుకుని చెన్నకేశవ స్వామిని సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామోత్సవంలో ఏర్పాటు చేసిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది.